రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

సీసీసీ నస్పూర్, ఆగస్టు 3: సీసీసీ నస్పూర్‌కు చెందిన పెట్టం సాయి నివాస్(25) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. నస్పూర్ నాగార్జునకాలనీకి చెందిన సాయి నివాస్ హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి డ్యూటీకి వెళ్లి శనివారం తెల్లవారుజామున ఇంటికి తిరిగి వస్తుండగా గచ్చిబౌలి వద్ద బైక్ అదుపుతప్పి తలకు తీవ్ర గాయమైంది. వెంటనే దవాఖానకు తరలించినప్పటికీ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు వెళ్లి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని నస్పూర్‌కు తీసుకువచ్చారు. తల్లిదండ్రులు పెట్టం శ్రీనివాస్-సువర్ణ రోదనలు మిన్నంటాయి. తండ్రి పెట్టం శ్రీనివాస్ సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3గనిలో హాలర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు కాగా, చిన్న కుమారుడు గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. సాయినివాస్ మృతితో నాగార్జున కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

దండేపల్లి, ఆగస్టు 3: దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామానికి చెందిన ఈర్ల అశోక్(34)అనే వ్యక్తి శనివారం జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. దండేపల్లి ఎస్సై ఉదయ్‌కిరణ్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..అశోక్‌కు 7 సంవత్సరాల క్రితం నిజామాబాద్ జిల్లా బాల్కొండకు చెందిన గంగసోనితో వివాహం జరిగింది. ఐదేళ్ల కిందట కుమారుడితో పుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో మద్యానికి బానిసయ్యాడు. నాలుగు రోజులు తీవ్ర మనస్తాపంతో ఆవేదనకు గురయ్యాడు. ఇంటి ప్రక్క న బావిలో బొక్కెన తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంతాపం

వేమనపల్లి, ఆగస్టు 3 : రాష్ట్ర సాంకేతిక సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్‌కుమార్ మృతిచెందగా శనివారం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటం వద్ద మౌనం పాటించి సంతాపం తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సంక్షిప్తం

అభివృద్ధి పనులకు భూమిపూజ

భీమారం, ఆగస్టు 3 : భీమారం మండల కేంద్రంలోని మాదన్న గూడెం, లంబాడీతండా, పెర్కవాడ కాలనీలో డీఎంఎఫ్‌టీ రూ. 59 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి భూమి పూజ నిర్వహించారు. ఆనంతరం జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులు పీఎం శ్రీ స్కూల్ ఫౌండ్ రూ. 11 లక్షలు మంజూరు కాగ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు చెకూర్తి సత్యనారాయణ రెడ్డి, పోడెటి రవి, జర్పుల రాజ్‌కుమార్ నాయక్, వేల్పుల శ్రీనివాస్, నాయకులు కామెరా రాములు, జనాగామ తిరుపతి, పోటు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఎమ్మెల్యే వివేక్‌కు వీవోఏలు వినతి ప్రతం అందించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు మమత, భాగ్యలక్ష్మి, విజయ, దేవిక, పద్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి ఎమ్మెల్యే పూజలు

జైపూర్, ఆగస్టు 3: జైపూర్ మండలంలోని శెట్‌పల్లి, కుందారం, కిష్టాపూర్, వేలాల గ్రామాల్లో శనివారం చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి పర్యటించారు. కుందారం మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం కుందారంలో ఆరోగ్యకేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు. కిష్టాపూర్, శెట్‌పల్లిలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

హాజీపూర్, ఆగస్టు 3 : రైతులు వర్షా కాలంలో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బుద్ధిపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పొలాల్లో ఒక్క సైడ్ వంగిన మూడు విద్యుత్ స్తంభాలను సరిచేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నూక రాజశేఖర్, ఏడీఈ టెక్నికల్ తిరుపతి, హాజీపూర్ ఏఈ మహేందర్ రెడ్డితో పాటు ఇంజనీర్ల బృందం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సొసైటీలో రుణమాఫీ ఖాతాల తనిఖీ

జన్నారం, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని పొనకల్ సహకార సంఘంలో రెండో విడుత ప్రభుత్వం చేసిన రూ1.50 లక్షల రుణం పొందిన వారి ఖాతాలను చెన్నూర్‌కు చెందిన అసిస్టెంట్ రిజిష్టర్ వీ రవికిశోర్ తనిఖీ చేశారు. 34 మంది రూ1.50 లక్షల రుణం పొందిన వారి ఖాతాలో రూ.27.79 లక్షలు జమ చేసినట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

లక్షెట్టిపేట,ఆగస్టు 3: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వెంకట్రావుపేట పీహెచ్‌సీ డాక్టర్ సతీశ్ తెలిపారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మొత్తం 9 సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని, గ్రామాల వారీగా వైద్య శిబిరాలను నిర్వహించి మందులు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వేమనపల్లి, ఆగస్టు 3 : నీల్వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాలి మధు, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఒడిల రాజన్న, నాయకులు తోకల రామచంద్రం, ముల్కల సత్యనారాయణ, జగన్, మల్లయ్య, తులసీరాం, జలపతిరావు, శ్రీశైలం, గణేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

మందమర్రి రూరల్, ఆగస్ట్ 3 : మందమర్రి మార్కెట్ సెంటర్ నుంచి పాలచెట్టు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతూ ఆటో కార్మిక సేవా సమితి పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు శనివారం వినతి పత్రం అందజేశారు. బొగ్గు టిప్పర్లు ఎక్కువగా తిరగడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ల వెంకటేశ్, బత్తిని రాజేశం, భద్ర, బండారి మల్లేశ్, శివమణి, రమేశ్, సిరిపురం రవి, బొల్లు రవి, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

కోటపల్లి మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఎంపిక

కోటపల్లి, ఆగస్టు 3: కోటపల్లిలో శనివారం ట్రస్మా రాష్ట్రస్థాయి కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కోటపల్లి మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కమిటీని నిర్మించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పెందోటి ఉమ, జనరల్ సెక్రటరీగా వొద్ది సంతోష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి కొళ్ల శ్యాం సుందర్, ట్రస్మా సభ్యులు ఇష్తకర్ అలీ, ఖాజా ఖంరొద్దీన్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల ఘాట్ రోడ్డు పరిశీలన

దండేపల్లి, ఆగస్టు 3: తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి శనివారం ఆర్‌అండ్‌బీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలిసి దండేపల్లి మండలం నుంచి తిర్యాని మండలం గుండాల గ్రామానికి వెళ్లే దారిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి రోడ్డు అంచనా వ్యయం గురించి చర్చించారు. ఈ మేరకు నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. గుండాల ఘాట్ రోడ్డుతో కుమ్రం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాల దూరాభారం తగ్గుతుందన్నారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజినీర్ మునిమడుగుల శంకర్, మంచిర్యాల డీఈ షెహబాజ్, ఐటీడీఏ ఈఈ భీంరావ్, ఏఈ రాజేశ్వర్, పద్మల్‌పురి కాకో ఆలయ చైర్మన్ సోము, లింగారావు, జంగు, కంది సతీశ్‌కుమార్, మోహన్, రవి, దేవయ్య, స్థానిక నాయకులు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 3: వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఆదివాసీ నాయకపోడు హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న తెలిపారు. మంచిర్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. ఆదివాసీలలో నాయకపోడు తెగను ఏ,బీ,సీ, డీ వర్గీకరణలో గోండుతెగలో కలపకుండా ప్రత్యేక కేటగిరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేసినేని రాజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట సత్యం మారేనేని రాజేశ్వరి, గంజి లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు స్వచ్ఛతగా ఉండాలి

భీమారం, ఆగస్టు 3 : భీమారంలో అన్ని గ్రామాలు స్వచ్ఛత వైపునకు ప్రయానించాలని భీమారం ఇన్‌చార్జి ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ సూచించారు. మండల కేంద్రంలోని పారిశుధ్య పనులను పరిశీలించి పలు సూచనలుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సతీశ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోండి

తాండూర్, ఆగస్టు 3 : తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ అన్నారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ చాపాల్ కార్యక్రమంలో భాగంగా శనివారం మాదారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో తపాలా శాఖలోని పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్, పోస్టుమెన్ ఫారూఖ్‌అలీ, పోస్టల్ ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో రిజర్వేషన్ అమలు చేయాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 3 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో పీవోడబ్ల్యూ మంచిర్యాల డివిజన్ 7వ మహాసభ జిలాల సహాయ కార్యదర్శి అరుణ అధ్యక్షతన జరిగింది. మహాసభలో జ్యోతి పాల్గొని మాట్లాడారు. పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు అరికట్టడంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు. అనంతరం ఐఎఫ్‌టీయూ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమానందం మాట్లాడుతు మహిళలు మరింత చైతన్య వంతులై పోరాడి హక్కులు సాధించు కోవాలని కోరారు.

డివిజన్ కమిటీ ఎన్నిక..

అనంతరం మంచిర్యాల డివిజన్ పీవోడబ్ల్యూ కార్యవర్గాన్ని 17 మందితో నియమించారు. డివిజన్ అధ్యక్షురాలిగా మంగ, ఉపాధ్యక్షురాలిగా మహేశ్వరి, లలిత, ప్రధాన కార్యదర్శిగా అనిత, సహాయ కార్యదర్శిగా మీనా, శ్యామల, కోశాధికారిగా రాజకళ, కమిటీ సభ్యులూగా భాగ్య, పద్మ, ఓదెమ్మ, నర్సక్క, సునీత, సరోజ, లక్ష్మి, కోమల, పద్మ, ఉమా ఎన్నికయ్యారు.

ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- మంచిర్యాల, ఆసిఫాబాద్ కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేశ్ ధోత్రే

మంచిర్యాల : సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు

ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

నస్పూర్/ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 3 : ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూ వివాదాలను పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ద్వారా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు చేసుకున్న దరఖాస్తులను రెవెన్యూ రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో భౌతికంగా పరిశీలించి పూర్తి వివరాలతో నివేదికలు రూపొందించాలని, ధ్రువపత్రాలను పరిశీలించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో భూ సమస్యల కోసం ధరణి పోర్టల్ ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 2 నాటికి 3,988 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసిఫాబాద్ కలెక్టర్ మాట్లాడుతూ వెంకటేశ్ ధోత్రే మాట్లాడుతూ తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా అదనపు కలెక్టర్ లాగిన్‌లలో మొత్తం 593 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి 10 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దాసరి వేణు వేణు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీవోలు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేశ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

బాలల హక్కులు కాపాడుదాం

- అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం
- రామగుండం సీపీ శ్రీనివాస్
- కమిషనరేట్ పరిధిలో 70 మంది బాల కార్మికులకు విముక్తి

రామగుండం సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 3 : బాలల హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని రామగుండం సీపీ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-10 ప్రాజెక్ట్ విజయవంతమైనట్లు ఆయన పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని, బాలలను పనిలో పెట్టుకుంటే డయల్-100ను సంప్రదించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు. మంచిర్యాల జిల్లా పరిధిలో 23 మంది బాలురు, ఏడుగురు బాలికలు, పెద్దపల్లి జిల్లా పరిధిలో 33 మంది బాలురు, ఏడుగురు బాలికలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

కొత్త చట్టాలతో మహిళలకు మరింత రక్షణ

కొత్త చట్టాలతో మహిళలకు మరింత రక్షణ ఉంటుందని రామగుండం సీపీ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని మహిళలు, బాలికలు, విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ పనిచేస్తున్నదని, స్కూల్స్, కాలేజీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టీ సేఫ్ అప్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలు, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు పేర్కొన్నారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని, వివరాలకు షీ టీం నంబర్ 6303923700లో సంప్రదించాలని, వాట్సప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'ను విజయవంతం చేయాలి

మంచిర్యాలటౌన్, ఆగస్టు 3 : ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఐదో తేదీనుంచి తొమ్మిదో తేదీవరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మసూద్ అలీ కోరారు. శనివారం సాయంత్రం వార్డు ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాలు, వార్డుస్థాయి కమిటీల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీ నుండి క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్లు, వార్డు అధికారులకు, మెప్మా ఆర్పీలకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మేనేజర్ స్వామి, ఆర్‌వో సతీశ్, వైద్యాధికారి మానస, సీడీపీవో విజయలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, మెప్మా టీఎంసీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి, ఆగస్టు 3 : ప్రభుత్వం ఈ నె 5 నుంచి 9వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలన్నారు. సమావేశం లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు న్నారు.

ఎస్టీపీపీ జీఎంగా రాజశేఖర్‌రావు

ఎస్టీపీపీ నూతన జీఎం రాజశేఖర్‌రావు

జైపూర్, ఆగస్టు 3: సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నూతన జీఎంగా రాజశేఖర్‌రావు శనివారం నియామకమయ్యారు. ఈ మేరకు సింగరేణి డైరెక్టర్ బలరాం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సింగరేణి ప్రధాన కార్యాలయంలో మార్కెటింగ్ అదనపు జీఎంగా పనిచేస్తున్న రాజశేఖర్‌రావు ఉద్యోగోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు.

నియామకం

దండేపల్లి, ఆగస్టు 3:మండలంలోని కర్ణపేట గ్రామానికి చెందిన మార్నేని రాజేశ్వరిని ఆదివాసీ నాయకపుపోడు హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆదివాసీ నాయకపోడులను ఏకతాటిపై తీసుకురావడానికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర కమిటీకి రాజేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.

నూతన కమిటీకి సన్మానం

సీసీసీ నస్పూర్, ఆగస్టు 3: నూతనంగా ఎన్నికైన నస్పూర్ ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. శనివారం సీసీసీ నస్పూర్‌లో జరిగిన సన్మాన కార్యక్రమానికి జిల్లా అసోసియేషన్ సభ్యులు, స్థానిక ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ పెద్ద సంఖ్యలో హాజరై అధ్యక్షుడు అగ్గు సాగర్, ప్రధాన కార్యదర్శి బాణాల రమణాచారి, కోశాధికారి తాటిపాముల రమేశ్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈ ప్రాంత ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనుకయ్య, కార్యదర్శి అప్పసు రాము, జిల్లా అధ్యక్షుడు నల్ల సతీశ్, గౌరవ అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్, కోశాధికారి సీపతి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్వాస తిరుపతి, మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి, జైపూర్, మండల అధ్యక్షుడు రాజాబాబు, వెంకటస్వామి, ఆకుల వేణు, కిశోర్‌గౌడ్, నస్పూర్ మాజీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

తాండూర్, ఆగస్టు 3 : డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, నూతన చట్టాలపై ప్రతి విద్యార్థీ అవగాహన కలిగి ఉండాలని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే కుమారస్వామి అన్నారు. మండలంలోని రేచిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తాండూర్ ఎస్ఐ డీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై, యాంటీ ర్యాగింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేద్దాం

చెన్నూర్ టౌన్, ఆగస్టు 3 : చెన్నూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉ